క్లుప్తంగా

నగరంలో కుండపోత వర్షం



నెహ్రూనగర్: నగరంలో మంగళవారం సాయంత్రం కుండపోత వర్షం కురిసింది. సాయంత్రం నాలుగున్నర నుంచి ఏకధాటిగా కురిసిన వర్షానికి నగరంలోని పలు వీధులు నీట మునిగాయి. ముఖ్యంగా డొంక రోడ్డు మూడు వంతెనలు, అరండల్ పేట, పాత గుంటూరు, బొంగరాల బీడు, నెహ్రూనగర్, బ్రాడీపేట తదితర ప్రాంతాలు నీటి మునిగాయి. అత్యసర పరిస్థితుల్లో బయటికి వెళ్లాల్సిన వాహనదారులు తడుస్తూనే ప్రయాణం చేయాల్సిన పరిస్థితి నెలకొంది.

ఐసీఎస్ఐ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

నెహ్రూనగర్: స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ది ఇనిస్టిట్యూట్ ఆఫ్ కంపెనీ సెక్రటరీస్ ఆఫ్ ఇండియా (ఐసీఎస్ఐ) అమరావతి చాప్టర్ ఆధ్వర్యంలో మంగళవారం అరండల్ పేట కార్యాలయంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా అమరావతి చాప్టర్ ఏపీ చైర్మన్ సి.ఎస్. రామకృష్ణ మాట్లాడుతూ ఎంతోమంది త్యాగధనుల కర్తవ్య దీక్షతో ఈనాడు స్వాతంత్ర్య ఫలాలు అనుభవిస్తున్నామని తెలిపారు. స్వాతంత్ర్య వేడుకల్లో భాగంగా యువత రక్తదానం చేయడం దేశభక్తిని చాటుకుందని ప్రశంసించారు. కార్యక్రమంలో ఐసీఎస్ఐ ఉపాధ్యక్షుడు నాగరాజు కుమార్, కార్యదర్శి కె. విజయ్ కుమార్, ట్రెజరర్ సిద్ధార్థ, మేనేజ్‌మెంటు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

అహల్య ట్రస్టు ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలు

గుంటూరు మెడికల్: స్వాతంత్ర్య దినోత్సవాన్ని మంగళవారం స్థానిక కొత్తపేటలోని అహల్య హాస్పిటల్‌లో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా డాక్టర్ శనక్కాయల రాజకుమారి హాజరై జాతీయ జెండాను ఎగురవేశారు. అహల్య ట్రస్టు ఆధ్వర్యంలో పేదలకు ఉచితంగా వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఆర్థిక స్వాతంత్ర్యం లభించినప్పుడే ప్రతి ఒక్కరూ ఆనందంగా ఉంటారని వెల్లడించారు. కార్యక్రమంలో డాక్టర్ భవిష్య రెడ్డి, డాక్టర్ స్వప్న రేఖ, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

మద్యం విక్రయిస్తున్న వ్యక్తి అరెస్టు

గుంటూరు ఈస్ట్: లాడ్జిలో మద్యం విక్రయిస్తున్న వ్యక్తిపై అరండల్‌పేట పోలీసులు కేసు నమోదు చేశారు. అరండల్‌పేట 1వ లైనులోని లాడ్జిలో పెండ్యాల ప్రసాదరావు మంగళవారం మద్యం విక్రయిస్తున్నాడు. సమాచారం అందుకున్న పోలీసులు దాడిచేసి ప్రసాదరావును స్టేషన్‌కు తరలించారు. అతని వద్ద నుంచి 12 మద్యం బాటిళ్ల స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

జీజీహెచ్‌లో చికిత్స పొందుతూ వ్యక్తి మృతి చెందిన ఘటనపై అరండల్‌పేట పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రసూల్ నగర్‌కు చెందిన చింతా సుబ్రహ్మణ్యం (60) ఈనెల 10న ప్రమాదవశాత్తు గాయపడ్డాడు. కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం జీజీహెచ్‌కు తరలించారు. సుబ్రహ్మణ్యం ఆసుపత్రిలో చికిత్సపొందుతూ మంగళవారం గుండెపోటుకు గురై మృతి చెందాడు. మృతదేహాన్ని మార్చురీకి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ప్రముఖులకు శ్రీ టీవీ పురస్కారాల ప్రదానం



పాత గుంటూరు: బృందావన్ గార్డెన్స్ శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయం అన్నమయ్య కళా వేదికగా కళాంజలి క్రియేషన్స్ ఆధ్వర్యంలో మంగళవారం శ్రీ టీ.వీ జాతీయ కళాశ్రీ పురస్కార ప్రధాన సభ నిర్వహించారు. సభకు సంస్థ అధ్యక్షుడు, సినీ నటుడు డాక్టర్ చిట్టినేని లక్ష్మీనారాయణ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ కె.ఎస్. లక్ష్మణరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గాయని మిరియాల సత్తెమ్మ, కళారంగంలో పొత్తూరి రంగారావు, డాక్టర్ రామచంద్ర, డాక్టర్ జె. రవికుమార్, అనూషా, జబర్దస్త్ నటుడు డాక్టర్ సునామి సుధాకర్, కళావిపంచి అధ్యక్షుడు బొప్పన నరసింహారావు, నిమ్మగడ్డ మీరయ్య, సుఖమంచి కోటేశ్వరరావు, షేక్ గనిలకు పురస్కారాల్ని అందించి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కళాపరిషత్ గౌరవ అధ్యక్షుడు ఆలోకం పెద్దబ్బయ్య, సినీ దర్శకుడు కాట్రగడ్డ రవితేజ, ఆడిటర్ దామచర్ల శ్రీనివాసరావు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని ఏవీకే సుజాత వ్యాఖ్యానంతో నిర్వహించారు.



జెండాను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే ముస్తఫా, నూరిఫాతిమా తదితరులు



జాతీయ జెండాతో ప్రదర్శన నిర్వహిస్తున్న డిప్యూటీ మేయర్ సజీల తదితరులు



ఉర్దూ డీఐ కార్యాలయంలో జెండాను ఎగురవేస్తున్న ఉర్దూ డీఐ ఖాసీం



జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న డాక్టర్ తోట చంద్రశేఖర్



చాంబర్ ఆఫ్ కామర్స్ కార్యాలయంలో జెండాను ఆవిష్కరిస్తున్న ఆంజనేయులు

స్వాతంత్ర్య స్ఫూర్తి.. తరగని చైతన్య దీప్తి

- నగరంలో ఘనంగా 77వ స్వాతంత్ర్య దినోత్సవం
- వాడవాడలా వేడుకలు
- గగనాన మురిసిన మువ్వన్నెల జెండా

పట్నంబజారు: స్వాతంత్ర్య పోరాటంలో మహనీయుల త్యాగం ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయమని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే షేక్ మొహమ్మద్ ముస్తఫా చెప్పారు. 77వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం బ్రహ్మానందరెడ్డి స్టేడియం సమీపంలోని ఆయన కార్యాలయంలో త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముస్తఫా మాట్లాడుతూ బ్రిటిష్ పాలకుల నుంచి స్వాతంత్ర్యం పొందేందుకు ఎంతో మంది వీరులు నేలకొరిగారని తెలిపారు. భారత జాతి విముక్తి కోసం పోరాడిన ప్రతి ఒక్కరూ నేటి యువతకు స్ఫూర్తిదాయకమని సూచించారు. త్యాగధనుల వీరత్వానికి బ్రిటిష్ పాలకులు దేశాన్ని విడిచిపెట్టి వెళ్లిపోయారని తెలిపారు. అనంతరం నియోజవకర్గంలోని పలు ప్రాంతాల్లో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో జరిగిన వేడుకల్లో మువ్వన్నెల పతకాన్ని ఆవిష్కరించారు. ఆనందపేటలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ యూత్ ఆధ్వర్యంలో జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మహిళా నేత షేక్ నూరిఫాతిమా, అబ్దుల్ కర్నుమా, పార్టీ నేతలు, అనుబంధ విభాగాల అధ్యక్షులు, కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు పాల్గొన్నారు.

➡ మాయాబజారులో డెప్యూటీ మేయర్ షేక్ సజీల స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక వ్యాపారులతో కలసి త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. వారితో కలిసి జెండాను చేతబట్టి ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నేత షేక్ షౌకత్ పాల్గొన్నారు.

పాత గుంటూరు: నగరంలో 77వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. జిన్నా టవర్ సెంటర్‌లోని చాంబర్ ఆఫ్ కామర్స్ కార్యాలయంలో అధ్యక్షుడు ఆతుకూరి ఆంజనేయులు మువ్వన్నెల జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు టి.ఎల్.వి. వీరాంజనేయులు, గౌరవ కార్యదర్శి షరాబు కృష్ణమూర్తి, కార్యదర్శి అన్నా పూర్ణచంద్రరావు,రంగా వెంకటరామకృష్ణ, ఆతుకూరి నగేష్‌కుమార్, కె.వి. రామమోహనరావు పాల్గొన్నారు.

➡ ఆర్టీసీ బస్టాండ్‌లో స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జిల్లా ప్రజా రవాణా అధికారి ఎం. రవికాంత్ జాతీయ జెండాను ఆవిష్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం విధుల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన సిబ్బందికి అవార్డులు అందజేశారు. కార్యక్రమంలో ఉప సహాయ సీఎంఈ నర్రా శ్రీనివాసరావు, పీవో శర్మ, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

➡ బృందావన్ గార్డెన్స్‌లోని సీనియర్ సిటిజన్స్ సర్వీస్ ఆర్గనైజేషన్, శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ కమిటీ నిర్వహణలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సభకు ఆర్గనైజేషన్ అధ్యక్షుడు డాక్టర్ మన్నే సుబ్బారావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా పలు రంగాల్లోని నిష్ణాతులు, అతిథుల్ని ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో డాక్టర్ సి.వి. రావు, డాక్టర్ మద్దినేని గోపాలకృష్ణ, నూతలపాటి తిరుపతయ్య, దాసరి హనుమంతరావు, డాక్టర్ యర్రా నాగేశ్వరరావు, ఆలయ అధ్యక్షుడు సీహెచ్. మస్తానయ్య, కేంద్ర సాహిత్య అకాడమి అవార్డు గ్రహీత డాక్టర్ పాపినేని శివశంకర్ పాల్గొన్నారు.

విద్యార్థి దశ నుంచే దేశభక్తి అలవర్చుకోవాలి

గుంటూరు ఎడ్యుకేషన్: విద్యార్థి దశ నుంచే దేశభక్తి అలవర్చుకోవాలని ఉర్దూ డీఐ షేక్ మొహ్మద్ ఖాసీం పేర్కొన్నారు. మంగళవారం 77వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా చౌత్రా సెంటర్లోని ఉర్దూ డీఐ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరో మహనీయుల త్యాగఫలంగా లభించిన స్వాతంత్ర్యాన్ని సద్వినియోగం చేసుకుని, వారి ఆశయాలకు అనుగుణంగా నడుచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ప్రభుత్వ ఉర్దూ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నేతల జీవితాలను స్ఫూర్తిగా తీసుకోవాలి

గుంటూరు మెడికల్: 77వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా మంగళవారం స్థానిక కొత్తపేట మహాలక్ష్మమ్మ దేవాలయం గాంధీ బొమ్మ వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించారు. ప్రముఖ ఐవీఎఫ్ వైద్యనిపుణులు డాక్టర్ శనక్కాయల రాజకుమారి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ విస్తారక్ రమేష్, నాయకులు మోతే శేషగిరి, మలిశెట్టి పవన్ కుమార్, దేవిశెట్టి బాబూరావు, ప్రదీప్ జైన్, దినేష్ జైన్, తల్లం మనోజ్, జతిన్ జైన్, తల్లం శ్రావణ్, పవన్, ఆర్ఎస్ఎస్ నేతలు ఆంజనేయులు, వాసు, సుధాకర్ పాల్గొన్నారు.

జీజీహెచ్ అభివృద్ధికి పాటుపడాలి

గుంటూరు మెడికల్: జీజీహెచ్‌లో 77వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఏకుల కిరణ్ కుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెలరోజులుగా ఉద్యోగులంతా నిజాయతీగా జీజీహెచ్ అభివృద్ధికి పాటుపడాలని పిలుపునిచ్చారు. వివిధ రంగాల్లో ఉత్తమ సేవలు అందించిన పలువురికి ప్రశంసా పత్రాల్ని అందజేశారు. అనంతరం నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతుల్ని అలరించాయి. కార్యక్రమంలో సివిల్ సర్జన్ ఆర్ఎంఓ డాక్టర్ బత్తుల వెంకట సతీష్ కుమార్, డెప్యూటీ సూపరింటెండెంట్లు డాక్టర్ డి.ఎస్.ఎస్.శ్రీనివాస ప్రసాద్, డాక్టర్ గోవింద్ నాయక్, ఏపీ నర్సెస్ కౌన్సిల్ రిజిస్ట్రార్ కె సుశీల, నర్సింగ్ సూపరింటెండెంట్ ఆశా సజని, ఏడీ నాగేశ్వరావు, అడ్మినిస్ట్రేటర్ ప్రవీణ్ కుమార్, మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు మద్దు ప్రేమజ్యోతిబాబు పాల్గొన్నారు.

➡ ఎందరో స్వాతంత్ర్య సమరయోధుల బలిదానాల వల్ల సిద్ధించిన స్వాతంత్ర్యం నేటి యువతకు స్ఫూర్తిదాయకమని భారత రాష్ట్ర సమితి ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు డాక్టర్ తోట చంద్రశేఖర్ అన్నారు. 77వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని మంగళవారం నగరంలోని బీఆర్ఎస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. పెద్దఎత్తున బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

జగన్ సుపరిపాలనలో పేదలకు స్వాతంత్ర్య ఫలాలు

ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి



త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ అప్పిరెడ్డి, ఎమ్మెల్యే గిరి, మేయర్ కావటి తదితరులు

పట్నంబజారు: జగన్ సుపరిపాలనలో అణగారిన వర్గాలు, పేదలకు స్వాతంత్ర్య ఫలాలు అందుతున్నాయని ఎమ్మెల్సీ, వైఎస్సార్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ల అప్పిరెడ్డి చెప్పారు. బృందావన్ గార్డెన్స్‌లోని ఎమ్మెల్సీ కార్యాలయంలో మంగళవారం 77వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని నిర్వహించారు. ముందుగా మువ్వెన్నల పతాకాన్ని ఆవిష్కరించి, అనంతరం కేక్‌ను కట్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అప్పిరెడ్డి మాట్లాడుతూ ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేర్చడంలో సఫలీకృతమవుతూ, సాధికారత, స్వావలంబన దిశగా ఏపీ దేశంలోనే అగ్రగామి రాష్ట్రంలా ముందుకు వెళుతోందని తెలిపారు. స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలకు అనుగుణంగా అందరికీ అత్యున్నత ప్రమాణాలతో ఆంగ్ల విద్యను ఉచితంగా అందించడం ద్వారా సీఎం జగన్‌ పేదరిక నిర్మూలనకు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నట్లు తెలిపారు. దిశ వంటి బలమైన చట్టాల రూపకల్పనతో పాటు అన్ని పథకాలు, పోస్టుల్లో అగ్రాసనం వేయడం ద్వారా మహిళలకు సాధికారత కల్పించారని చెప్పారు. గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా స్థానిక సుపరిపాలనకు పెద్దపీట వేసినట్లు పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల్ని ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాలలో బలోపేతం చేయడం ద్వారా సమసమానత్వ సాధన దిశగా సీఎం జగన్ ముందడుగు వేశారని వివరించారు. పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే మద్దాళి గిరిధర్ మాట్లాడుతూ భిన్నత్వంలో ఏకత్వం గల భారతీయులందరి ఉమ్మడి పర్వదినం స్వాతంత్ర్య దినోత్సవమని తెలిపారు. నగర మేయర్ కావటి మనోహర్‌నాయుడు మాట్లాడుతూ ఎందరో మహనీయుల ప్రాణ త్యాగాల ఫలితమే నేడు మనం అనుభవిస్తున్న ఈ స్వాతంత్రం అని పేర్కొన్నారు. కార్యక్రమంలో జీడీసీసీ బ్యాంకు చైర్మన్ రాతంశెట్టి సీతారామాంజనేయులు, అర్బన్ బ్యాంకు డైరెక్టర్ బందా రవీంద్రనాథ్, పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి సుందరరామశర్మ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బత్తుల దేవానంద్, డెప్యూటీ మేయర్ షేక్ సజీల, డాక్టర్ వై.షేక్, కార్పొరేటర్లు ఈచంపాటి వెంకటకృష్ణ(ఆచారి), షేక్ రోషన్, పడాల సుబ్బారెడ్డి, అచ్చాల వెంకటరెడ్డి, అందుగుల సంతోష్, మోతుకూరి వెంకటరత్నం, గీతామందిరం చైర్మన్ వెలుగూరి రత్నప్రసాద్, మిర్చియార్డు మాజీ చైర్మన్ సుధాకర్‌రెడ్డి, కొప్పుల విజయమాధవి, గనిక ఝాన్సీ, మేరిగ విజయలక్ష్మి, జగన్ కోటి, కాకి శ్రీను, రాఘవ, కోటేశ్వరరావు, పానుగంటి చైతన్య, రబ్బాని, స్టార్ మస్తాన్, మాదాసు కిరణ్, వలివేటి వెంకటరమణ, సురసాని వెంకటరెడ్డి, రెడ్డి కోటేశ్వరరావు పాల్గొన్నారు.

వీరుల త్యాగఫలం నేటి స్వాతంత్ర్య దినోత్సవం

నగర మేయర్ కావటి



ఎన్టీఆర్ స్టేడియంలో జెండా ఆవిష్కరిస్తున్న మేయర్ కావటి, ఎమ్మెల్యే మద్దాళి గిరి

నెహ్రూనగర్: ఎంతో మంది ప్రాణ త్యాగాల ఫలితమే నేటి స్వాతంత్ర్య భారత దేశమని నగర మేయర్ కావటి శివ నాగ మనోహర్ నాయుడు అన్నారు. 77వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు, ఎమ్మెల్యేలు మద్దాళి గిరిధర్, నగరపాలక సంస్థ అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలసి గుంటూరు నగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో, ఎన్టీఆర్ స్టేడియంలో జెండా ఆవిష్కరణ చేశారు. ఎన్‌సీసీ విద్యార్థుల పెరేడ్ తిలకించి, గౌరవ వందనం స్వీకరించారు. విధుల్లో ప్రతిభ కనబరచిన నగర పాలకసంస్థ ఉద్యోగులకు ప్రశంసా పత్రాల్ని అందజేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నేటి యువత స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల్ని స్ఫూర్తిగా తీసుకుని, దేశాభివృద్ధికి పాటుపడాలని సూచించారు. ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు మాట్లాడుతూ స్వాతంత్ర్యం రావడానికి ఎందరో త్యాగాలు చేశారని, వారి త్యాగాల్ని ప్రతి ఒక్కరూ గుర్తు చేసుకుంటూ దేశానికి ఏమి చేశామో ఆలోచించుకోవాలని తెలిపారు. దేశభక్తుల గురించి నేటి తరానికి ప్రతి ఇంటిలో తల్లిదండ్రులు తెలియజేయాలని ఆయన సూచించారు. ఎమ్మెల్యే మద్దాళి గిరిధర్ మాట్లాడుతూ స్వాతంత్ర్య సమపార్జనలో అసువులు బాసిన అమరుల త్యాగాల్ని యువత ఎన్నటికి మరిచి పోకూడదని తెలిపారు. అనంతరం విధుల్లో ప్రతిభ కనబరచిన నగరపాలక సంస్థ ఉద్యోగులకు, ప్రశంసా పత్రాలను అందజేసి అభినందించారు. సెక్యూరిటీ గార్డులు, పట్టణ ప్రణాళికా విభాగం దళం సిబ్బందికి యూనిఫాం, రక్షణ పరికరాలు అందజేశారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి కమిషనర్ పెద్ది రోజా, డెప్యూటీ మేయర్ షేక్ సజీల, డెప్యూటీ కమిషనర్ సీహెచ్.శ్రీనివాస్, సిటీప్లానర్ ప్రదీప్ కుమార్, ఈఈ సుందరరామిరెడ్డి, సీఎంహెచ్‌వో డాక్టర్ విజయలక్ష్మి, ఎంహెచ్‌వో డాక్టర్ భానుప్రకాష్, ఏడీహెచ్ రామారావు, మేనేజర్ శివన్నారాయణ, డీఈఈ మహ్మద్ రఫిక్, నగర పాలక సంస్థ వివిధ విభాగాల అధికారులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



అవార్డు అందిస్తున్న జిల్లా ప్రజా రవాణా అధికారి రవికాంత్



జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న సీనియర్ సిటిజన్స్



జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న డాక్టర్ శనక్కాయల రాజకుమారి



సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ ఏకుల కిరణ్‌కుమార్

ఆంధ్రా ఖ్యాతిని ఇనుమడింపజేయండి

ఎమ్మెల్సీ అప్పిరెడ్డి, ఎమ్మెల్యే గిరి



క్రీడాకారులను అభినందిస్తున్న ఎమ్మెల్సీ అప్పిరెడ్డి, ఎమ్మెల్యే గిరి తదితరులు

పట్నంబజారు: క్రీడారంగంలో గుంటూరు సత్తా చాటి, ఆంధ్రా ఖ్యాతిని మరింత ఇనుమడింపజేయాలని ఎమ్మెల్సీ, వైఎస్సార్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ల అప్పిరెడ్డి, పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే మద్దాళి గిరిధర్ పిలుపునిచ్చారు. ఇటీవల విజయవాడలో జరిగిన టేబుల్ టెన్నిస్ రాష్ట్రస్థాయి పోటీల్లో ఎన్టీఆర్ స్టేడియం క్రీడాకారులు సత్తా చాటారు. అత్యుత్తమంగా రాణించిన పవన్ పురుషుల విభాగంలో స్టేట్ చాంపియన్‌గా నిలవగా, అసాధారణ ఆటతీరుతో హాసిని స్టేట్ అండర్ - 17 విభాగంలో చాంపియన్‌షిప్ చేజిక్కించుకుని, అండర్ - 19 విభాగంలో రన్నరప్‌గా నిలచి మూడో స్థానం పొందింది. ఈ క్రమంలో మంగళవారం టేబుల్ టెన్నిస్ సీనియర్ ఆటగాళ్లు, అసోసియేషన్ ప్రతినిధులు శివప్రసాద్, కె.ఎస్.ఎస్.ఎన్.రాజు, కోచ్ సురేంద్రతో కలసి బృందావన్‌గార్డెన్స్‌లోని ఎమ్మెల్సీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. క్రీడాకారుల్ని ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి, ఎమ్మెల్యే మద్దాళి గిరిదర్ దుశ్శాలువతో సత్కరించారు. కార్యక్రమంలో జీడీసీసీ బ్యాంకు చైర్మన్ రాతంశెట్టి సీతారామాంజనేయులు (లాలుపురం రాము), డెప్యూటీ మేయర్ షేక్ సజీల, వైఎస్సార్ సీపీ నేతలు, పలు అనుబంధ విభాగాల అధ్యక్షులు, పలు కార్పొరేషన్ల డైరెక్టర్లు, కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు పాల్గొన్నారు.

సీజీజీబీ ఆధ్వర్యంలో వేడుకలు



కొరిటెపాడు(గుంటూరు): గుంటూరు కేంద్రంగా ఉమ్మడి గుంటూరు, ఉభయగోదావరి జిల్లాల్లో పని చేస్తున్న చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకు(సీజీజీబీ) అరండల్‌పేటలోని ప్రాంతీయ కార్యాలయంలో 77వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని మంగళవారం నిర్వహించారు. బ్యాంక్ రీజినల్ మేనేజర్ పి.వీరారెడ్డి త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం నూరు వసంతాల అమృత కాలంలోకి అడుగిడిన సందర్భంలో స్వాతంత్ర్య వీరుల త్యాగాల్ని గుర్తు చేసుకుంటూ ప్రతి ఒక్కరూ బాధ్యతతో కర్తవ్య పథంలో సాగాలని హితవు పలికారు. ఖాతాదారులకు, ఉద్యోగులకు ఆయన స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు అందించారు. కార్యక్రమంలో సీజీజీబీ చీఫ్ మేనేజర్ విద్యాసాగర్, అన్ని బ్రాంచీల మేనేజర్లు, ఉద్యోగులు, పలువురు ఖాతాదారులు, సిబ్బంది పాల్గొన్నారు.

మద్యం విక్రయిస్తున్న ఇద్దరి అరెస్టు

నగరంపాలెం: అనధికారికంగా మద్యం విక్రయిస్తున్న ఇద్దరిని అరెస్టు చేసినట్లు గుంటూరు-1 ఎస్ఈబీ (సెబ్) సీఐ ఎం.రమేష్ తెలిపారు. ముందస్తు సమాచారంతో పెదకాకాని రైల్వే క్రాసింగ్ గేట్ వద్ద మద్యం సీసాలు విక్రయిస్తున్న పెదకాకాని మండలం సదాశివయ్యకాలనీ వాసి కె.శివరామకృష్ణను, పెదకాకాని శివాలయం రోడ్డులో విక్రయిస్తున్న షేక్ హసానుల్లాను మంగళవారం అరెస్టు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. వారి వద్ద రూ.8,100 ఖరీదు చేసే మద్యం సీసాల్ని సీజ్ చేశామని తెలిపారు. గత కొద్ది రోజులు వీరిద్దరూ వేర్వేరుగా మద్యం విక్రయిస్తున్నట్లు విచారణలో వెల్లడైందని సీఐ వెల్లడించారు.

గంజాయి విక్రేత అరెస్టు



నగరంపాలెం: గంజాయి విక్రయించే పాత నేరస్తుడ్ని గుంటూరు-1 ఎస్ఈబీ (సెబ్) స్టేషన్ పోలీసులు అరెస్టు చేశారు. అతని నుంచి రూ.26 వేలు ఖరీదు చేసే 4.8 కిలోల గంజాయి, ఒక సెల్‌ఫోన్ సీజ్ చేశారు. ఇన్నర్ రింగ్ రోడ్డులోని గుంటూరు-2 ఎస్ఈబీ స్టేషన్‌లో మంగళవారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఎస్ఈబీ గుంటూరు ఏఎస్పీ డీఎస్.మహేష్ వివరాల్ని వెల్లడించారు. ముందస్తు సమాచారంతో నల్లచెరువు 25 వీధిలో అద్దెకు ఉంటున్న షేక్ షఫీ ఇంట్లో మంగళవారం పోలీసులు తనిఖీలు నిర్వహించారు. అతని వద్ద గంజాయి గుర్తించారు. దీంతో అతన్ని అరెస్టు చేసి 4.8 కిలోల గంజాయి, ఒక సెల్‌ఫోన్ సీజ్ చేశామని ఏఎస్పీ చెప్పారు. గతంలో షఫీ వాహనాలకు పంక్చర్లు వేస్తూ జీవించేవాడని పేర్కొన్నారు. అయితే, 2021 నుంచి గంజాయి విక్రయించడం అలవాటు చేసుకున్నాడని పేర్కొన్నారు. అతనిపై నగరంపాలెం పీఎస్, గుంటూరు-1, 2 ఎస్ఈబీ స్టేషన్లల్లో కేసులు ఉన్నాయని చెప్పారు. ఇటీవల రాజమండ్రిలో ఓ వ్యక్తి వద్ద గంజాయి కొనుగోలు చేసి, దాన్ని పొట్లాలుగా తయారుచేసి విక్రయించేవాడని తెలిపారు. త్వరగా డబ్బు సంపాదించాలనే దురాశతో గంజాయి విక్రయాలకు పాల్పడేవాడని చెప్పారు. గంజాయి విక్రయదారులతోపాటు రవాణా చేసే వ్యక్తులను సైతం అరెస్ట్ చేస్తున్నామని పేర్కొన్నారు. పదేపదే పట్టుబడిన వారిపై ఇటీవల గుంటూరు జిల్లాలో పీడీ చట్టాలు ప్రయోగించినట్లు ఆయన చెప్పారు. ఎస్ఈబీ గుంటూరు-1 స్టేషన్ సీఐ ఎం.రమేష్, డీఎస్ఈఓ సీఐ సామినేని ఆంటోనిరాజు, ఎస్ఐలు ఎస్.శ్రీనివాసరావు, షేక్.ఆరిఫ్, హెచ్‌సీ పీవీ పోతురాజు, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

నిర్మల్ హృదయ్‌లో వృద్ధులకు పండ్ల పంపిణీ



గుంటూరు ఎడ్యుకేషన్: శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ దివంగత డాక్టర్ బీఎస్ రావు జయంతి సందర్భంగా మంగళవారం బ్రాడీపేట నిర్మల్ హృదయ్‌లోని వృద్ధులు, మానసిక వికలాంగులకు సంస్థ ఎగ్జిక్యూటివ్ ఏజీఎం ఈమని దుర్గాప్రసాద్ పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డీన్‌లు కిశోర్, చంద్రశేఖర్, ఏజీఎం వెంకటరావు, ప్రిన్సిపాల్ రాఘవ, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.